# విజయం


అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 08

బుధవారం /జూన్ 14 / 2023

https://vijayamdaily.com

## ఆడబిడ్డల అభివృద్ధికి
# కెసిఆర్ పెద్దపీట..



- మహిళ సంక్షేమంలో తెలంగాణ అగ్రస్థానం
- మా మనసున్న ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్
- మహిళా సంక్షేమానికి విప్లవాత్మక పథకాలతో దేశానికి స్ఫూర్తి..
- తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఆడబిడ్డల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం, టీవీసీ ఫంక్షన్ హాల్ జరిగిన లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సాధికారత దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుసుధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 గంటలు సంక్షేమం కోసం కష్టపడే ప్రభుత్వాన్ని మరొకసారి దీవించండని అన్నారు. మనస్ఫూర్తిగా మన ముఖ్యమంత్రి.. మన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలు సందర్భంగా అంగన్వాడి స్కూల్లో లైట్లు, ఫ్యాన్లు, కరెంటు ఏర్పాటు చేయాలిని అధికారులను కోరారు. నియోజవర్గంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఇంకొక పది రోజుల్లో చిన్నపి ల్లలకి ప్లేట్స్ పంపిణీ చేస్తామన్నారు. షీ టీమ్ లతో మహిళా రక్షణ.... ఆసరా తో అండగా ఉంటామని అన్నారు. మహిళ సంక్షేమంలో తెలంగాణ అగ్రస్థానం ఉందన్నారు. ఆడబిడ్డల అభివృద్ధికి కెసిఆర్ పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.

04లో..

## హెల్త్ హబ్‌గా
# తెలంగాణా..!

- ఆరోగ్య తెలంగాణే కేసీఆర్ లక్ష్యం
- కేంద్రం కుట్రలు చేసినా సొంత నిధులతో అభివృద్ధి
- అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీలు చరిత్ర
- విప్లవాత్మక కార్యాచరణతో వైద్య రంగం బలోపేతం
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో సూపర్ స్పెషాలిటీ సేవలు
- బస్తీ, పల్లె దవాఖానాల్లో జనం క్యూలు
- రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం
- స్వరాష్ట్రంలో వైద్యం దేశానికే ఆదర్శం
- కంటి వెలుగు అద్భుతం
- నేటి వైద్యారోగ్య దినోత్సవం విజయవంతానికి ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపు



ఖమ్మం ప్రతినిధి, జూన్ 13 (విజయం న్యూస్):

సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణా హెల్త్ హబ్ గా మారిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరగనున్న వైద్యారోగ్య దినోత్సవం విజయవంతాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ నామ పార్టీ శ్రేణులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు.

వివరాలు 02లో..

## మహిళలకు అన్ని రంగాల్లో
# ముందుండాలి..!

### సమాజం వారికి సమాన హక్కులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

### ఖమ్మంలో ఘనంగా మహిళా సంక్షేమ దినోత్సవం



ఖమ్మం, జూన్ 13(విజయం న్యూస్):

మహిళలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం ఆదుకొని చేయూత నిస్తుందని, సమాజం వారికి సమాన అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. అంగన్వాడీ వర్కర్ల ను అంగన్వాడీ టీచర్లుగా పిలవడంతో వారి గౌరవం పెరిగిందన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు 300 శాతం పెరిగినట్లు ఆయన తెలిపారు.

మీగతా 2లో..

## ఖమ్మంకు ఏమి చేశారని
# అమిత్ షా వస్తున్నాడు

- అమిత్ షా తీసుకొచ్చే పెద్ద వలలో చేపలు కాదు కదా పాములు కూడా పడవు
- ఖమ్మంలో కమ్యూనిస్టులది సహజ బలం
- అందుకే రాజకీయ చ్కైతన్యం గల జిల్లాగా బిజెపి వలలో పడదు
- క్రాస్ రోడ్డులో ఉన్న నాయకుల కూడా బిజెపిని చూసి పారిపోతున్నారు
- ధరణిపై అఖిలపక్షం పెట్టాలి
- లక్ష మందికిపైగా సభ్యులతో కొత్తగూడెం ప్రజా గర్జన గ్రాండ్ సక్సెస్
- విలేకర్ల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

05లో..




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

లక్ష గొంతుకల రణనినాదం పేరిట కొత్తగూడెంలో ఆదివారం జరిగిన సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభ బ్రహ్మాండంగా విజయవంతమైందని, అనుకున్న దాని కంటే అధనంగా లక్షకుపైగా ప్రజలు బహిరంగ సభ లో పాల్గొన్నారని కూనంనేని సాంబశివరావు తెలిపారు.

# హెల్త్ హబ్‌గా తెలంగాణా..!

**మొదటి పేజీ తరువాయి..**

ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. కేంద్రం సహకరించక పోయినా సొంత నిధులతో రాష్ట్ర వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నారని అన్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణా శరవేగంగా దూసుకుపోతోందని అన్నారు. ప్రభుత్వ దవాఖానాలు అత్యాధునిక సాంకేతిక పరికరాలు, నిపుణులైన డాక్టర్లుతో ప్రజలకు సేవలందిస్తున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పడకేసిన వైద్య రంగం స్వరాష్ట్రంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సీఎం కేసీఆర్ నిర్దేశకత్వంలో తీసుకున్న విప్లవాత్మకమైన చర్యలు కారణంగా ప్రజా వైద్యంపై ప్రజల్లో విశ్వాసం నింపిందన్నారు. నేడు అధునాతన ప్రభుత్వ అస్పత్రుల్లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. మెరుగైన వైద్య సేవలకు గాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అవార్డులు, రివార్డుల పంట పండిస్తుందని అన్నారు. తన్నీరు హరీశ్ రావు ఆ శాఖ మంత్రి పదవి చేపట్టిన తర్వాత వైద్య రంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలకు తెరలేచిందని అన్నారు. నిమ్స్ విస్తరణకు ప్రభుత్వం రూ. 1,571 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కేసీఆర్ కిట్ తో గర్భిణీ లకు ఎన్నో ప్రయోజ నాలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వంద శాతం ప్రసవాలు ప్రభుత్వ దవాఖానాల్లోనే జరుగు తున్నాయని అన్నారు. బస్తీ దవాఖానాలు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను తలపింపజేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితంగా మాతా శిశు మరణాలు బాగా తగ్గిపోయాయని అన్నారు. అమ్మఒడి పథకం కింద రాష్ట్రంలో 300కు పైగా వాహనాలున్నాయని అన్నారు. ఇవి నిత్యం వేల మంది గర్భిణీలకు సురక్షిత ప్రయాణం కల్పిస్తూ రవాణా ఖర్చును తగ్గిస్తున్నాయని నామ అన్నారు. మరో వైపు రాష్ట్రంలో దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం ఒక చరిత్ర అన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో ఈ తొమ్మిదేళ్లలో 20 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటుతో మొత్తం వాటి సంఖ్య 25 కి పెరిగిందని నామ అన్నారు. 2014లో 5 ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 25కి పెరగడం కేసీఆర్ అద్భుత ప్రతిభా పాలనకు నిదర్శనమని అన్నారు.ఫలితంగా మెడికల్ సీట్లు కూడా విపరీతంగా పెరిగాయని చెప్పారు. కిడ్నీ సమస్యలున్న వారి కోసం డయాలసిస్ కేంద్రాలు వరంగా మారాయని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.100 కోట్లు ఖర్చు చేస్తుందని నామ తెలిపారు. ఆరోగ్య మహిళా పథకానికి కూడా ఎంతో ఆదరణ ఉందన్నారు. ఈ పథకం కింద 8 రకాల పరీక్షలు అందిస్తున్నారని తెలిపారు. కంటి వెలుగు అద్భుత పథకమని అన్నారు. అంధత్వ రహిత తెలంగాణా లక్ష్యంగా చేపట్టిన ఈ పథకం కింద ఇప్పటి వరకు 1.54 కోట్ల మందికి పైగా కంటి పరీక్షలు చేసి, 40 లక్షల మందికి పైగా కండ్లద్దాలు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా టీ డయాగ్నస్టిక్స్ మరో రికార్డ్ అన్నారు. బస్తీ దవాఖానాలు విస్తృతమైన సేవలందిస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ లాంటి పథకాలు ఎంతో ఆదరణకు నోచుకున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పీహెచ్ సీలు , సబ్ సెంటర్లను ప్రభుత్వం మరింత బలోపేతం చేసిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,239 సబ్ సెంటర్లకు నూతన భవనాలు నిర్మిస్తున్నారని చెప్పారు. ఇంకో వైపు పల్లె దవాఖానాలను మరింత అభివృద్ధి చేస్తున్నారని ఎంపీ నామ చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా వైద్య రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని, జరుగుతుందని తెలిపారు. ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీల ఏర్పాటు చరిత్ర అన్నారు. కేసీఆర్ దార్శనికత్వ పాలన వల్ల మారుమూల ప్రాంత విద్యార్థులకు సైతం వైద్య విద్య అందుబాటులోకి వచ్చిందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మహిళలకు అన్ని రంగాల్లో ముందుండాలి



**మొదటి పేజీ తరువాయి..**

నగర కార్పొరేషన్ లో 36 మంది మహిళా కార్పొరేటర్లు ఉన్నట్లు, ఇది 50 శాతానికి మించి ఉందని ఆయన తెలిపారు. నిర్ణయాత్మక పదవుల్లో మహిళలు ఉండాలని, మహిళలు సమస్యలు, బాధలు త్వరగా అర్థం చేసుకుంటారని ఆయన తెలిపారు. ఐఏఎస్ లలో టాప్ 3 స్థానాల్లో మహిళలే ఉన్నట్లు, సామాజిక చేయూత అందిస్తే 33 శాతం కాకుండా 50 నుండి 60 శాతం మహిళలే ఉంటారన్నారు. 70 వేల మందికి వితంతు, ఒంటరి మహిళ లకు ఆసరా పెన్షన్లు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కళ్యాణలక్ష్మి క్రింద 45 వేల కుటుంబాలకు లబ్ది చేకూర్చినట్లు ఆయన అన్నారు. ఈ పథకంతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 45 గురుకులాల్లో 19,113 మంది బాలికలు చదువుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందిస్తూ అనీమియా నివారణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం అమలుచేస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పాలు, గుడ్డుతో పౌష్టికాహారం అందించడంతో పాటు, పుట్టిన పిల్లలు ఎదుగుదలకు బాలామృతం ప్లస్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఆయన అన్నారు. ఆసుపత్రులలో వంద శాతం ప్రసవాలు జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాలు మన జిల్లాలో 30 నుంచి 70 శాతానికి పెరిగాయని అన్నారు. ఆడపిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా షీ టీం బృందాలను ఏర్పాటు చేసి, ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ద్వారా నిరంతర నిఘా పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ, జనాభాలో సగభాగం మహిళలు ఉన్నట్లు, ముదితలు నేర్వగా లేని విద్య లేదే ఇలలో అని పెద్దలు అన్నట్లు ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. పట్టుదలతో ఏ కార్యక్రమం అయిన మహిళలు విజయవంతం చేస్తారన్నారు. పాఠశాలల రూపురేఖలు మార్చినట్లు, నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మహిళలను గౌరవించిన రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆసరా పెన్షన్లు, షీ టీమ్స్, భరోసా కేంద్రాలు ఏర్పాటుతో, తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్‌గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల కేంద్ర స్వేచ్ఛ స్వయం సహాయక సంఘానికి రూ. 2.30 కోట్ల బ్యాంక్ లింకేజీ ఋణ చెక్కును, పీఎంఎఫ్ఎంఇ క్రింద 30 శాతం సబ్సిడీపై మహిళా సమైక్యకు రూ. 1.80 కోట్ల బ్యాంక్ లింకేజీ ఋణ చెక్కును సంఘ సభ్యులకు అందజేశారు. చేయూత వాహనాన్ని కలెక్టర్ మేయర్ తో కలిసి ప్రారంభించారు. ఐసిడిఎస్ వారిచే 300 రకాల పౌష్టికాహార తినుబండారాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులచే జ్యూట్ బ్యాగులు, బనియన్స్, పచ్చళ్ళు, హోమ్ ఫుడ్స్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. మేయర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌లు బతుకమ్మ, కోలాటం ఆడి, మహిళలను



ఉత్సాహపరిచారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన మహిళలను ఘనంగా సన్మానించి, మెమోంటో లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, కార్పొరేటర్లు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న విద్యార్థుల పుస్తక పఠనానుభవం

**(ఖమ్మం-విజయం న్యూస్)**

పుస్తక పఠనం తమ ఆలోచనలను, ప్రాపంచిక దృక్పథం సామాజిక పోకడలను, గ్లోబల్ ప్రపంచంలో మానవ సంబంధాల్లో వస్తున్న మార్పులను తాము చదివిన కథలు, నవలలు ప్రముఖుల జీవితచరిత్రల గురించి మంగళవారం నాడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ట్యాంక్ బండ్ మీద జరిగిన నాకు నచ్చిన పుస్తకం -రచయిత అనేకార్యక్రమాన్ని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల బుక్ రీడర్స్ క్లబ్, ప్రభుత్వ మహిళా కళాశాల బుక్ రీడర్స్ క్లబ్, తెలంగాణ బుక్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడెమీ గౌరవ సలహాదారులు, ప్రముఖ కవి ప్రసేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ పుస్తకాల గురించి పఠనానుభవాన్ని పంచుకున్నారు. తొలుత ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల విద్యార్థిని కావేరి ,కోట్లవనజాత రాసిన మైదాకు వసంతం కదా సంపుటిలోని కథల ప్రత్యేకతలను వివరించింది.మహిళాకళాశాల విద్యార్థిని శ్రుతి మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ కవితలు, శ్రీ శ్రీ కవిత్వం లోని అభ్యుదయ భావాలను సోదాహరణంగా వివరిస్తూ తన అనుభవాలను ఆవిష్కరించింది, మోహన్ అనే విద్యార్థి మానుకోట ముచ్చట్లు , అటామిక్ ఎనర్జీ పుస్తకాలు తన ఆలోచనలను ప్రభావితం చేసిన విధానాన్ని పంచుకున్నారు.ఎస్.కే రేష్మా భాను రంగనాయకమ్మ రాసిన స్త్రీ పుస్తకం ప్రత్యేకత ను,,కే.లక్ష్మీశిరీష ఓల్గా రాసిన నోర్ముయ్ కథ,,కే.రేవతి కాళోజీ నా గొడవ,నల్లసరస్వతి , అంపశయ్య నవీన్ రాసిన లిఉమెన్స్ కాలేజీ నవల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మహిళాకళాశాల అధ్యాపకులు, పోట్లక్రిష్ణ వేణి, పద్మారాణి, నేలకొండపల్లి కళాశాల ప్రిన్సిపాల్ డా.పరంజ్యోతి, ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల తెలుగు అధ్యాపకులు డా.సీతారాం, ఎం.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల సవాల్ స్వీకరిస్తున్నాం

- ఎమ్మెల్యే కందాళ వద్ద ప్యాకేజీలు తీసుకున్నదెవ్వరో బయటపెట్టాలి
- ప్లేస్ మీరు చెప్పిన సరే..మమ్మల్ని చెప్పమన్నా సరే
- వ్యక్తిగత విమ్మర్శలకు వెళ్లం.. మా నేతలపై చేసినందుకు వాళ్ల విజ్ఞత్ కే వదిలేస్తున్నాం
- ముత్యాలగూడెంలో ప్రశాంత వాతావారణ అవసరం.. అందరు సహాకరించాలి
- పోలీసుల బెదిరింపులు ఆపాలి.. న్యాయవిచారణకు పూర్తిగా సహాకరిస్తాం
- విలేకర్ల సమావేశంలో కూసుమంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కూసుమంచి, జూన్ 13(విజయం న్యూస్):** పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్యాకేజీలు తీసుకుంటున్నారని, వాటిని బయటపెట్టేందుకు సిద్దంగా ఉన్నామని, అందుకు సిద్దమాని బీఆర్ఎస్ నేతలు చెప్పినట్లుగా మీడియాలో చూశామని, ఆ సవాల్ ను కాంగ్రెస్ పార్టీ తరుపున స్వీకరిస్తున్నామని, సవాల్ కు సిద్దంగా ఉన్నామని, సమయం, రోజు, స్థలం మీరు చెప్పిన సరే.. మమ్మల్ని చెప్పమన్నా సరే అంటూ కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రలోని మినిగాంధీభవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, యడవల్లి రాంరెడ్డి, ఎండీ.ఖలీమ్, ఎర్రబోయిన వీరభద్రం, గొళ్లపూడి వీరన్నలు మాట్లాడారు. ముత్యాలగూడెం గ్రామంలో ఒక కులానికి సంబంధించిన పండుగ జరుగుతుందని, ఆ పండుగకు అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, భక్తులు వెళ్లారు, పూజలు చేశారు, తిరిగి వచ్చారని అన్నారు. కానీ పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ భారీ ర్యాలీగా ప్రచార రథంతో, పార్టీ జెండాలతో వెళ్లడం, సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇండ్ల ముందు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినందుకు అక్కడ వాగ్వాదం జరిగినట్లుగా తెలిసిందన్నారు. ప్రచార రథంతో కాకుండా భక్తితో వెళ్లి పూజలు చేసి, ప్రజలతో మాట్లాడి వస్తే ఎలాంటి గొడవ ఉండకపోయేదని, అయినప్పటికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కన్వాయ్ పై రాళ్ల దాడి చేయడంను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాళ్ల దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సహాకరిస్తుందన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులే ఈ దాడి చేశారని చెప్పడం, కాంగ్రెస్ పార్టీ నుంచి బాగా పనిచేసే వారిపై కేసులు పెట్టాలని ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదన్నారు. న్యాయ విచారణ చేసి నిజంగా రాళ్లు విసిరిన వారిపై చర్యలు తీసుకుంటే కచ్చితంగా మేము సహాకరించేందుకు సిద్దంగా ఉన్నామని, పోలీసులపై, న్యాయ వ్యవస్థపై కాంగ్రెస్ పార్టీకి అపారమైన నమ్మకం, గౌరవం ఉందన్నారు. కార్యక్రమానికి సంబంధం లేని కాంగ్రెస్ పార్టీ వారిపై పోలీసులు అర్థరాత్రి ఇండ్లపైకి వెళ్లి దాడి చేయడం అమానుషమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అయితే ముత్యాలగూడెంలో పరిస్థితులు చేయిజారక ముందే ప్రశాంత వాతావరణంలో తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ పోలీసులకు సహాకరిస్తుందని, అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, ముత్యాలగూడెం వాసులు కూడా సమన్వయం పాటించి శాంతివాతావారణంలో ఉండే విధంగా చూడాలని కోరారు.

### వ్యక్తిగత విమ్మర్శలపై స్పందించం

బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై వ్యక్తిగత విమ్మర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వ్యక్తిగత విమ్మర్శలు చేసే దైర్యం,దమ్ము మాకు ఉందని, మా వద్ద మీకంటే ఎక్కువ తీట్లు తిట్టగలిగే వారు ఉన్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ మాకు అలాంటి విద్యను నేర్పలేదని అన్నారు. కాంగ్రెస్ నేతలపై చేసిన వ్యక్తిగత విమ్మర్శల పట్ల వారి విజ్ఞత్ కే వదిలేస్తున్నామని తెలిపారు. ఎవరు ఎలాంటి వారో పాలేరు నియోజకవర్గప్రజలకు, కూసుమంచి మండల ప్రజలకు బాగా తెలుసని, మరి కొద్ది నెలల్లో జరగబోయే ఎన్నికల్లో ఎవరు ఎలాంటివారో ప్రజలే తీర్పు చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే చుట్టు కాంగ్రెస్ వాళ్లు తిరుగుతున్నారని, కాంగ్రెస్ వాళ్లకే పనులు చేస్తున్నారని, పనులు చేయించుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు చెప్పడంతో పాటు ఎమ్మెల్యే వద్ద నుంచి ప్యాకేజీలు తీసుకుంటున్నరని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మా చేతుల్లో బీఫామ్ లు తీసుకున్న నాయకులు ఇప్పుడు కోట్లకు పడగెత్తారని, మేము మాత్రం ఇలాగే ఉన్నామని, ఎవరు ఎలా ఎదిగారో ప్రజలందరికి తెలుసన్నారు. వ్యక్తిగతాలకు పోకుండా మండలం ప్రశాంతంగా ఉండాలనే కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందని, కావాలనే సోషల్ మీడియా గ్రూపులల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సత్తా ఎంటో కచ్చితంగా చూపిస్తామని, మా సత్తా ఎంటో కూడా ఆరోపణలు చేసిన నాయకులకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుసూదన్, బెల్లంకొండ కిరణ్, బానోతు సత్యం, నాగయ్య, బాదావత్ నరేష్, సైదులు నాయక్, మొగలి సురేష్, సైదానాయక్, సోసైటీ వెంకన్న, శేఖర్ రెడ్డి, పాపారావు, దారా సుధాకర్ తదితరులు హాజరైయ్యారు.

# బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేయండి



- పూర్తి స్థాయిలో పార్టీ ప్రతిష్ట పెంచండి
- తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా అడుగులు వేయాలి
- విలేకర్ల సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,
- ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జ్ ఎండీ ఓబేధుల్లా కొత్వాల్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)** మండల, బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీని బలోపేతం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జ్ ఎండీ.ఓబేధుల్లా కొత్వాల్ తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించనైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్య టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జ్ ఎండీ.ఓబేధుల్లా కొత్వాల్ హాజరైనారు. నాయకులకు, కార్యకర్తలకు దశదిశ నిర్దేశించారు. పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. వర్గపోరును పక్కన పెట్టాలని ఆధేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠ పరుచుటకు బూత్ స్థాయి నుండి మండల స్థాయి కమిటీలు పూర్తి స్థాయిలో పూర్తి చేసి పార్టీ ప్రతిష్ట పెంచాలని కోరారు. హైదరాబాద్ లో నిర్వహించిన సభలో ప్రియాంక గాంధీ ప్రకటించిన సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్పూర్తిగా తెలంగాణ యువ శక్తిని మేల్కొలిపే దిశగా అడుగులు వేయాలని సూచించారు. జులై 02 న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలో పాల్గొనేవారు చివరి తేదీ జులై 01వరకు 7661899899 నెంబర్ కు మిస్ కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ,ప్రతి నియోజకవర్గం నుండి (20000) ఇరవై వేల మంది పాల్గొనేలా చేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం లోని అన్ని నియోజకవర్గాలలో ఇరవై వేల యూత్ ను రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలో పాల్గొనేలా చేయాలని,అనుబంధ సంఘాలను బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామిరెడ్డి గోపాలరెడ్డి, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, మాలోత్ రాందాస్ నాయక్, పుచ్చకాయల వీరభద్రం, బైరెడ్డి మనోహర్ రెడ్డి, శీలం ప్రతాప్ రెడ్డి, శౌరి, సున్నం నాగమణి, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, యడ్లపల్లి సంతోష్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,ఎస్సీడీ. హుస్సేన్, మద్ది శ్రీనివాస్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, రామిరెడ్డి చరణ్ రెడ్డి, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, నాయకులు రామసహాయం మాధవి రెడ్డి, కొడకండ్ల వెంకట్ రెడ్డి,పల్లెబోయిన చంద్రం, మిక్కిలినేని నరేందర్, ముస్తాఫా జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన బ్లాక్/మండల/పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,ప్రస్తుత/మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇన్స్ పెక్టర్ల బదిలీలు చేసిన ఐజీ:చంద్ర శేఖర్ రెడ్డి

**(ఖమ్మం-విజయం న్యూస్)** విదేశీ టూర్ నుండి హైదరాబాద్ కు చేరుకొని విధుల్లో చేరిన మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పలువురు ఇన్స్ పెక్టర్లను బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ లో ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న వినయ్ కుమార్ ను భద్రాది కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచకు, పాల్వంచలో పని చేస్తున్న నాగరాజును ఐజి కార్యాలయానికి, వరంగల్ పోలీస్ కమీషనరేట్లో సిసిఆర్బిలో పని చేస్తున్న రమేష్ ను భద్రాది కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్ పెక్టర్ గా నియమించారు. కొత్తగూడెం టూ టౌన్ లో ఉన్న రాజును మహబూబాద్ జిల్లా మరిపెడకు, మరిపెడ లో ఉన్న సాగర్ ను ఐజి కార్యాలయానికి, మహబూబాబాద్ డిసిఆర్బి లో ఉన్న ఫణిందర్ ను గూడూరు కు, గూడూరులో పనిచేస్తున్న షేక్ యాసిన్ ను ఐజి కార్యాలయానికి,కొత్త గూడెం డీసీఆర్ లో పనిచేస్తున్న ఉపేందర్రావును మహబూబాద్ జిల్లా డోర్నకల్ కు, డోర్నకల్ లో పనిచేస్తున్న వెంకటరత్నం ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు, బదిలీ చేశారు. మహబూబాబాద్ సిసిఎస్ లో పనిచేస్తున్న శ్రీనివాస్ జూలూరుపాడుకు, జూలూరుపాడు లో పనిచేస్తున్న వసంత్ ను ఐజి కార్యాలయానికి బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజీ చండీశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇంకా రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తున్న కరుణాకర్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు, భీమేష్ ను సిసిఎస్ మహబూబాబాద్ కు, ఆసిఫాబాద్ లో ఉన్న పవన్ కుమార్ ను మహబూబాబాద్ డిసిఆర్బికి బదిలీ చేశారు.



# కాం(గ్రెస్ పార్టీ గెలుపు తథ్యం

**ఏన్కూరు. జూన్ 13 (విజయం న్యూస్)**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాం(గ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అని టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ ధరావత్ రామ్మూర్తి నాయక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ సమావేశం జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ త్వరలోనే వివిధ పార్టీల నుంచి భారీ స్థాయిలో చేరికలు ఉంటాయని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో ఐదు లక్షల కోట్ల అప్పు చేసిన ముఖ్యమంత్రి కి పాలాభిషేకాలు సిగ్గుచేటు అన్నారు. కాం(గ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ 500 కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ భృతి 4000, రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయటం జరుగుతుందని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతున్న అన్నారు. ధరణి తప్పులు తడకగా ఉందని, కాం(గ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. 11 లక్షల మంది కి గాను నాలుగు లక్షల మందికి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం కుటిల యత్నం చేస్తుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. సమావేశంలో ఎల్ డి ఎం కోఆర్డినేటర్ ఉప్పల నరేష్, టిపిసిసి సభ్యులు సూరంపల్లి రామారావు, వక్కంతుల నాగార్జున, ఉప్పెర్ల ఆనంద ప్రసాద్, తాళ్లూరి నరసింహారావు, నున్న రామకృష్ణ, మాలోతు నరసింహారావు, భూక్య బాబులాల్, పురం అంజన్ కుమార్ యాదవ్, నిమ్మల నరేంద్ర, ప్రభావతి రెడ్డి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**ఏన్కూరు జూన్ 13 (విజయం న్యూస్)**

నేడు బుధవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏన్కూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో నిర్వహించనున్నట్లు ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదులు ఉదయం 10 గంటలనుండి ఒంటిగంట వరకు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చడం, ఓల్టేజీలో హెచ్చుతగ్గులు, లోపాలున్న మీటర్లు మార్చడం, క్యాటగిరి మార్పు, నూతన సర్వీసుల మంజూరు సంబంధించి వినియోగదారులు తమ సమస్యలను రాతపూర్వకంగా అందజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఆడబిడ్డల అభివృద్ధికి కెసిఆర్ పెద్దపీట..

(మొదటిపేజీ తరువాయి..)



మహిళా సంక్షేమానికి విప్లవాత్మక పథకాలతో దేశానికి స్ఫూర్తి అని, ఆడబిడ్డలకు అన్నీ తానై అండగా నిలుస్తున్న కేసీఆర్ సర్కార్ మరోసారి అధికారంలోకి వచ్చే విధంగా ఆశీర్వదించాలని కోరారు. 2014 కంటే ముందు మహిళలకు అంగన్వాడీ టీచర్లు అప్పటి కంటే ఇప్పుడు ఎలా ఉన్నారు మీరు ఆలోచించుకోవాలని సూచించారు. మా మనసున్న ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని, గ్రామాలలో మీరందరూ మంచి సేవ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరుతున్నామని తెలిపారు. మీరు అడగకుండానే కెసిఆర్ మీకు అన్ని చేశారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు బోడా మంగిలాల్, బెల్లం ఉమా, బానోతు శ్రీనివాస్ నాయక్, పద్మ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, జడ్పీటీసీలు వరప్రసాద్, బేబి, జాయింట్ కలెక్టర్ మదుసూదన్ రావు, ఏసీపీ బస్వారెడ్డి, నాలుగు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు.

# పేదలకు నామ చేయూత



- అభివృద్ధికి చిరు"నామా"
- నామను మళ్లీ గెలిపించుకోవాలి
- ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవతో 41 మందికి మంజూరైన రూ.16.02 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పలువురు వక్తలు

**ఖమ్మం, జూన్ 13(విజయం న్యూస్):**

అభివృద్ధికి చిరునామా ఎంపీ నామ నాగేశ్వరరావు అని పలువురు ముఖ్య వక్తలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవతో డోర్నకల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం , ఇల్లందు, ఖమ్మం, మధిర, పాలేరు, సత్తుపల్లి ,వైరా నియోజక వర్గాలకు చెందిన 41 మందికి మంజూరైన రూ. 16,02,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఖమ్మంలోని ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకొని, బడుగు, బలహీన వర్గాల వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నారని అన్నారు. నామ ప్రత్యేక కృషి వల్ల ప్రతి నెలా భారీ ఎత్తున సీఎం ఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయిస్తూ పేదలను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ఎవరు అనారోగ్యంతో ఆపదలో ఉన్నా నేనున్నానంటూ ముందుకు వచ్చి, పేదలను ఆదుకుంటూ బాసటగా నిలుస్తున్నారని పేర్కొ న్నారు. అంతేకాకుండా కోట్ల విలువైన ఎల్వోసీలను అందించిన చరిత్ర ఎంపీ నామాది అన్నారు. పార్టీలక తీతంగా ఆదు కుంటున్న సీఎం కేసీఆర్ కు, ఎంపీ నామకు రానున్న ఎన్నికల్లో అండగా ఉండి, మళ్లీ గెలిపించుకొని, మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. కేవలం తొమ్మిదేళ్లలోనే అభివృద్ధిలో తెలంగాణాను దేశంలోనే నెంబర్ వన్‌గా చేసిన కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరి పైనా ఉందని వక్తలు తెలిపారు. ప్రతి ఇంటికి ఏదో రూపంలో లబ్ది చేకూర్చిన కేసీఆర్ మళ్లీ వస్తేనే సాధించిన తెలంగాణాకు సార్థకత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు, పార్టీ నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్ , దిశ కమిటీ సభ్యురాలు చింతల చెర్వు



లక్ష్మీ ,సొసైటీ డైరెక్టర్ చావా వేణు, కూసుమంచి శివాలయం మాజీ ఛైర్మన్ వీరవెల్లి వెంకటేశ్వర్లు, కూసుమంచి మహిళా నాయ కురాలు తిప్పని అలివేలమ్మ, కొక్కిరేణి ఎంపీటీసీ అంబేద్కర్ , నాయకులు తన్నీరు రవి కుమార్, వాకదాని కోటేశ్వర రావు, గొడ్డేటి మాధవరావు, పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జి తాళ్లూరి హరీష్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం
## భారీగా తరలివచ్చిన మహిళలు

**ఏన్కూరు జూన్ 13 (విజయం న్యూస్)**

మహిళా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి మహిళా సంక్షేమ దినోత్సవం మంగళవారం ఏన్కూరు కమ్మవారి కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై,కోలాటాలు, డప్పు వాయిద్యాలు, నృత్యాలు, బతుకమ్మలతో ఎమ్మెల్యే రాములు నాయక్ కు ఘన స్వాగతం పలికారు. ప్రధాన సెంటర్ నుండి, సభా వేదిక వరకు మహిళలు ర్యాలీగా చేరుకున్నారు. ముందుగా అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత, మహిళా ప్రజా ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాములు నాయక్ హాజరై ప్రసంగిస్తూ కళ్యాణ్ లక్ష్మి,షాది ముబారక్, ఆసరా పెన్షన్లు ఇస్తూ పెద్దన్నగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు.చాకలి ఐలమ్మ, ఝాన్సీ లక్ష్మీబాయి పుట్టిన గడ్డ అని గుర్తు చేశారు. స్త్రీలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. 9 ఏళ్ల పాలనలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలవడం గర్వకారణం అన్నారు. మహిళలకు అన్ని



రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు.లక్షా 26 వేల మందికి,9 కోట్ల రూపా యలను కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులకు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పథకంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న కెసిఆర్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీలు ఆరెం వరలక్ష్మి, మాలోతు శకుంతల, పావని, జడ్పిటిసిలు బాదావత్ బుజ్జి, నంబూరి కనకదుర్గ, సర్పంచులు చిర్రా రుక్మిణి, భూక్య క్రాంతి, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి,సిడిపిఓ దయామని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకటమ్మ, రేఖాభాయి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఐకెపి ఎపిఎం హరి నారాయణ, తహసిల్దార్ ముజాహిద్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ధర్మారావు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంకు ఏమి చేశారని అమిత్ షా వస్తున్నాడు..!

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సభకు అంతకుముందు ఏప్రిల్ 14 నుండి జరిగిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పాల్గొన్న వారికి, లక్షలాది మంది కార్యకర్తలకు, ప్రజలకు, మంచి కవరేజీ కల్పించిన మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ఆమోదించామని, వాటి సాధనకు ప్రణాళిక రూపొందిస్తామని వెల్లడిరచారు.

**ఖమ్మం వచ్చే నైతిక హక్కు అమిత్‌షాకు లేదు:**

పెట్టారని, ఇతర పార్టీల వారిని చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అంగడిలో సరుకు దొరుకుతుందా లేదా అని ఖమ్మంకు అమిత్ షా వస్తున్నారని, ఆయన పార్టీ ఆటలు ఇక్కడ సాగబోవన్నారు. జిల్లాకు చెందిన కొందరు నడిరోడ్డులో నిలబడి అటూ ఇటూ చూస్తున్నారని, వాళ్ళను పట్టుకుందామని కేంద్రంలో అధికారంలో ఉన్నవారు, అలాగే అధికారం కావాలని కోరుకుంటున్న వారు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. కాని కమ్యూనిస్టులకు ఖమ్మంలో సహజ బలం ఉండడంతో అందుకే అమిత్ ఖమ్మంకు వచ్చే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. సింగరేణి గనులను ప్రైవేటు పరం చేస్తున్నారని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, అలాంటి వారి మాటలు జనం నమ్మబోరని అన్నారు. జనాభా ప్రాతిపదికన త్వరలో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరుగుతుందని, దాని ద్వారా దక్షిణ భారతం వర్సెస్ ఉత్తర భారతం అనే అనారోగ్య పోటీ వస్తుందని, దానిని కూడా బిజెపి స్వార్థ ప్రయోజనానికి ఉపయోగించుకుంటుందని విమర్శించారు.

**‘ధరణి’పై అఖిలపక్షం**



తొమ్మిదేళ్ళుగా తెలంగాణకు పునర్విభజన చట్టంలో హామీలు నెరవేర్చని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు ఖమ్మంకు వచ్చే నైతిక హక్కు లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన పెద్ద వల తీసుకొని ఖమ్మంకు వస్తున్నారని, ఆ వలకు చేపలు కాదు కదా కనీసం పాములు కూడా చిక్కబోవని ఎద్దేవా చేశారు. విషం కక్కే పాములు కూడా కాలకూటంలాంటి విషంగక్కే బిజెపి అంటే భయంతో పారిపోతున్నాయి. బిజెపి అంటేనే తెలంగాణ ప్రజలు పారిపోతున్నారని, చివరకు క్రాస్ రోడ్స్(నడి రోడ్డు) లో ఉండి ఏ పార్టీలో చేరాలని అటూ ఇటూ చూస్తున్న వారు సైతం ఆ పార్టీలో చేరబోరని అన్నారు. హైదరాబాద్ మగ్దూంభవన్‌లో సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఎన్.బాలమల్లేశ్ కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాపై అన్ని పార్టీల నాయకులు ఫోకస్ చైతన్యం గల జిల్లా అయిందని, అందుకే బిజెపిని పట్టించుకోవడం లేదన్నారు.

**తొమ్మిదేళ్ళలో ఏమి చేశారు? దక్షిణ భారత దేశం, ఉత్తర భారత దేశంలుగా దేశాన్ని విభజిస్తున్నారా?**

మోడీ, అమిత్ షాలు కవల పిల్లలు అని, తొమ్మిదేళ్ళలో వారు తెలంగాణకు ఏమి చేశారో చెప్పాలని కూనంనేని ప్రశ్నించారు. పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించారా? గిరిజన యూనివర్సిటీ ఇచ్చారా? కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చారా? అని నిలదీశారు. బయ్యారంలో ఇనుప ఖనిజం ఉన్నదని నాటి కేంద్ర మంత్రి బీరేంద్ర సింగ్ చెప్పారని, జియలాజికల్ సర్వే సైతం 60 శాతం ఖనిజం ఉన్నట్ల నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఎందుకు ఇవ్వలేదని, తెలంగాణ అంటే, ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటే కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు అంత కోపం అని ప్రశ్నించారు.

‘ధరణి’ పోర్టల్ ను ఎత్తివేయాలనే వాదనను తాము సమర్థించడం లేదని, అయితే అందులో లోటు పాట్లను సరిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వానికి కూనంనేని సాంబశివరావు సూచించారు. దీనిపై ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించాలని, ప్రభుత్వం కూడా ప్రతిష్టకు పోకుండా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సూచనలు స్వీకరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా భూములను డిజిటల్ సర్వే చేయాలని, జిఒ 58 కింద పేదలందరికీ పట్టాలు ఇచ్చే ప్రక్రియను మరింత వేగిరం చేయాలని డిమాండ్ చేశారు.

**ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పోడు భూములకు పట్టాలివ్వాలి:**

పోడు భూములకు సంబంధించి 11.5 లక్షల ఎకరాలను గుర్తించామని స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారని, ఇప్పుడేమో 4.5 లక్షల ఎకరాలకే పత్రాలు ఇస్తామంటున్నారని అన్నారు. గతంలో ప్రకటించిన మొత్తానికి హక్కు పత్రాలు ఇవ్వాలని, ఆ తరువాత సరిహద్దు చుట్టూ కంచె వేసుకున్నా, కందకాలు తవ్వుకున్నా అభ్యంతరం లేదన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి సమగ్ర చట్టం తేవాలి:**

జర్నలిస్టులకు కనీస వేతనం, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య పథకం, పిల్లలకు విద్య సంబంధించి సమగ్ర చట్టాన్ని రూపొందించాలన్నారు.

**యథాతథ స్థితి (స్టేటస్ కో)లో బిఆర్ ఎస్ పొత్తు**

మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బిఆర్ ఎస్ మద్దతు ఇచ్చామని, ఆ పొత్తు యథాతథ స్థితిలో ఉనట్లుగా తాము భావిస్తున్నామని ఒక ప్రశ్నకు సమాధానంగా కూనంనేని చెప్పారు. బిజెపిని నిలవరించడంలో కాంగ్రెస్ కంటే కెసిఆర్ బలంగా పోరాడుతారనే నమ్మకంతో తాము మునుగోడులో మద్దతు ఇచ్చామని, దానికనుగుణంగా అందరిని కలుపుకుని బిజెపిపై అలుపెరగని పోరాటానికి నాయకత్వం వహించాలని, ఆ విషయంలో మెత్తబడితే విశ్వాసం సన్నగిల్లుతుందని తెలిపారు. సిఎం అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదా? అని అడిగిన ప్రశ్నకు తాము అపాయింట్ మెంట్ అడగలేదు, వారు ఇవ్వలేదు అని పల్లా

**సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి:**

ప్రతి ఏటా సింగరేణి కాలరీస్ లాభాలు వస్తున్నాయని సిఎండి చెబుతున్నారని, మరి సింగరేణి కార్మికులకు ఇళ్లు ఎందుకు ఇవ్వడం లేదని, ఔట్ ఉద్యోగులను పర్మినెంట్ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. సింగరేణి గనుల లాభాల, ఆస్తులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసి, సింగరేణి గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులకు లాగా కనీస పెన్షన్ కల్పించాలన్నారు.

వెంకట్ రెడ్డి అన్నారు. కాగా, ఇరు పార్టీలు కూడా ఎవరి కార్యాక్రమాలలో వారు బిజీగా ఉన్నామని, వాస్తవానికి గతంలో ఒకసారి సిఎం అపాయింట్ మెంట్ ఇచ్చినప్పటికీ మా పార్టీ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా వెళ్ళలేకపోయామని కూనంనేని వివరించారు. సమస్యలు ఏవైనా ఉన్నప్పుడు మంత్రి కెటిఆర్ కలిసి పరిష్కారం కోరామని చెప్పారు. ఎన్నికలలో సిపిఐ, సిపిఐ(ఎం) కలిసి ఉండడం గ్యారెంటీ అని, బిఆర్ పొత్తు వద్దనుకొని మేము అనుకోలేని, అలాగే వారు కూడా అనలేదని చెప్పారు. ఆ విషయంపై కూడా ఎన్నికలకంటే ముందే త్వరలోనే స్పష్టత వస్తుందన్నారు.

**అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రవేశమే లక్ష్యం:**

అసెంబ్లీలో కమ్యూనిస్టుల లేని లోటను ప్రజలు, మేధావులు, కష్టజీవులు భావిస్తున్నారు. రాష్ట్రంలో బయ్యారం కుంభకోణాన్ని ఆ రోజుల్లో తానే ఎంఎల్ఎగా ఉన్నప్పుడు బయట పెట్టినట్లుగా కూనంనేని గుర్తు చేశారు. అలాగే దేశంలో హర్షద్‌మెహతా కుంభకోణం, 2%--%జి స్పెక్ట్రమ్, కోల్ స్కామ్‌లాంటి పలు కుంభకోణాలను, గురుదాస్ దాస్‌గుప్తా, సురవరం సుధాకరరెడ్డిలాంటి నాయకులు ఎంపిలుగా ఉన్నప్పుడు వెలికితీసిన విషయాన్ని కూనంనేని గుర్తు చేశారు.

**రైలు ప్రమాదానికి బాధ్యులు ఎవరు..? అజీజ్ పాషా**

బాలాసోర్ జరిగిన రైలు ఘోర రైలు ప్రమాదంలో నైతిక బాధ్య త వహిస్తూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయలేదని మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా ప్రశ్నించారు. ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షాలు ఎందుకు ఆ విధంగా ఆదేశించలేదన్నారు. అత్యంత ఘోరమైన ఈ ప్రమాదంలో 200లకు పైగా జనం మరణించారని, వేలాది మంది గాయపడ్డారని, ఇందుకు బాధ్యత ఎవరిదని నిలదీశారు. ప్రపంచమంతా మోడీని కీర్తిస్తుంటే భారతదేశంలో ప్రతిపక్షాలు మాత్రం విమర్శిస్తామని బిజెపి అంటోందని, వాస్తవానికి భారతదేశంలో మత సామరస్యం లేదని బిల్కిన్ అమెరికా కాంగ్రెస్ నివేదిక పెట్టారని చెప్పారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు ప్రశ్నించరని, ఎందుకంటే భారతదేశంలోని మార్కెట్ వదులుకునేందుకు ఆ దేశాలు సిద్ధంగా లేవన్నారు.